## పిసిసిప్రధాన కార్యదర్శి పేరూరి ప్రసన్నకుమార్ శర్మకు అభినందనలు



2


నేటి ప్రభాత

# సూర్య

జాతీయ తెలుగు దిన పత్రిక

ఉమ్మడి రంగా రెడ్డి జిల్లాలు

శనివారం 14 జూన్ 2025 ఎడిటర్ పాలగోని రాజేష్ పేజీలు 4 వేల 4


# కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బిజెపి విస్తరించింది

### -ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం : బీజేపీ ఎంపీ రఘునందన్ రావు

షాద్ నగర్ లో మోడీ 11 సంవత్సరాల పాలన పై మీడియా సమావేశం

(షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 14) :కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బిజెపి నీ ఆదరిస్తున్నారని,ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం విస్తరించిందని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు.శనివారం పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్ లో భారతీయ జనతా పార్టీ కేంద్రంలో 11 సంవత్సరాల మోడీ పాలనపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుపై ఎందుకు దృష్టి పెట్టడం లేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ధ్వజమెత్తారు.

# ముదిరాజ్ సంఘం భవననిర్మాణానికి నిధులిస్తా

### -ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.

### -ఎమ్మెల్యేని కలిసిన ఆరుట్ల ముదిరాజ్ సంఘం.



మంచాల, ప్రభత సూర్య ప్రతినిధి జూన్ 14

ఆరుట్ల ముదిరాజ్ సంఘ మత్స్యకారులు శనివారం ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాద పూర్వకంగా తొర్రుర్ క్యాంప్ కార్యాలయంలో కలిసి ఆరుట్ల ముదిరాజ్ మత్స్యకార భవనం అసంపూర్తిగా ఉందని తెలియజేసారు. సానుకూలంగా స్పందించి భవనాన్ని పూర్తి చేయడం కోసం తన నిధుల నుంచి 10 లక్షల రూపాయల మంజూరు చేస్థానానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల గ్రామ మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ఎంపిటిసికావలి శ్రీను ముదిరాజ్, ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్ , గ్రామ శాఖ అధ్యక్షడు రావుల భాషయ్య, కార్యదర్శి దాసరమోని రమేష్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు సికిందర్ రెడ్డి,గ్రామశాఖ కమిటీ ఉపాధ్యక్షుడు తలారి కృష్ణ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ, మత్స్యశాఖ అధ్యక్షుడు తవిటి యాదగిరి, కార్యదర్శి గుడ్డిమల్ల గిరి, ప్రసాద్ ముదిరాజ్, సంఘ పెద్దలు నూకం లక్ష్మయ్య,కావలి యాదయ్య, బొద్రమోని లక్ష్మయ్య, దాసరమోని అంజయ్య, దసరామోని నాగేష్, కావలి దర్శన్, బుట్టి జంగయ్య పిడుగు నర్సింహ్మ,నుకం శేఖర్,గుడ్డిమల్ల బుచ్చయ్య, డైరెక్టర్ జిలమోని శ్రీనివాస్,డైరెక్టర్ నుకం యాదయ్య ముదిరాజ్ యువజన విభాగ సభ్యుడు రైనా పాండాల శ్రీనివాస్,రావుల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జేష్ట మాసం సంకష్టహర చతుర్థి పూజలు

### - ఈ చతుర్థి రోజు అన్నదాత బండారి రమేష్

3



# సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభం

**-సిపిఎం జెండా ఆవిష్కరించిన మండల రాములు**

**-ప్రిన్సిపల్ గా పి అంజయ్య**

యాచారం సూర్య న్యూస్ ( జూన్ 14):. యాచారం మండల పరిధిలో తమ్మలోని గూడ సమీపంలో శ్రీ సత్యనారాయణ ఫంక్షన్ హాల్ లో 14, 15 సిపిఎం పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభించారు. శనివారం సిపిఎం శిక్షణ తరగతులు పార్టీ సీనియర్ నాయకులు మండల రాములు జెండా ఆవిష్కరించారు. ఉదయం మొదటి క్లాసు సిపిఎం జిల్లా కార్యదర్శి పావురాల యాదయ్య రాజకీయ ముసాయిదా తీర్మానంపై క్లాసులు బోధించారు. మధ్యాహ్నం రెండో క్లాస్ మతం మతోన్మాదంపై పిట్టల రవి బోధించారు. రంగారెడ్డి జిల్లాలో బలమైన పార్టీ నిర్మాణం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రజా సమస్యల పైన నిరంతరం అధ్యాయం చేసి పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. మతం మత్తు లాంటిది, దేశ రాజకీయాల్లో మోడీ ప్రభంజనం మతం మత్తులో మునిగిపోయారని పార్టీ శిక్షణ తరగతులో బోధించారు. ఈ దేశానికి బిజెపి హానికరమని అన్నారు. ప్రజలను చైతన్యం చేసి, బిజెపి మతం చిచ్చుపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. అప్పుడే ప్రజల్లో చైతన్యమై మేల్కొంటారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య, చంద నాయక్, జంగయ్య, తావు నాయక్, దంతుక పెద్దయ్య, జగన్, పి వెంకటయ్య, ఎం జె వినోద్ కుమార్, నాజర్, విప్లవ కుమార్, బాలరాజ్, పద్మ, పార్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు బిజెపి విస్తరించింది




కేసీఆర్ ఇక్కడ ఎంపీగా గెలిచి తాను పాలమూరు బిడ్డనని ప్రచారం చేసుకొని ప్రాజెక్టులో ఒక తట్ట మట్టి తీయలేదని,9:30 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉండి పాలమూరు రంగారెడ్డికి అన్యాయం చేసి వెళ్లిపోయారని, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా కెసిఆర్ ను అనుసరిస్తున్నారని ఆరోపించారు. ఇద్దరు కుర్చీ వేసుకుని లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ పూర్తి చేస్తామన్నారని, అప్పుడు కెసిఆర్ కు గాని, ఇప్పుడు రేవంత్ రెడ్డికి గాని కుర్చీలు దొరకడం లేదని ఎద్దేవా చేశారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఫోన్ టాపింగ్ చేస్తుందని తాను ఆనాడే చెప్పినా ఎవరు పట్టించుకోలేదని, ఇప్పుడు కూడా కేవలం కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఐదేళ్లలో ఒక వంతు పాలన అయిపోయిందని ఇంకా ఎంతకాలం దీనిని సాగదీస్తారని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ ఏం చేసింది అని ప్రశ్నించే కాంగ్రెస్ మధ్యతరగతి వర్గాలకు 12 లక్షల వరకు పన్ను పరిమితిని విధించిన సంగతి గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా దళిత వర్గాల కోసం గత బడ్జెట్లో 1.5 లక్షల కోట్లు కేటాయించిందన్నారు. కులాల గణన చేయాలంటూ పట్టుబడుతున్న రాహుల్ గాంధీ ఒక్కసారి బిజెపి అవకాశం ఇచ్చిన ఎమ్మెల్యేలను, ఎంపీలను చూడాలన్నారు. ఇందులో 80 శాతం ఎస్సీ ఎస్టీ వర్గాలు, మహిళలు ఉన్నారని గుర్తు చేశారు. భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం  ఎంతో చేసిందని చెప్పుకుంటూ పోతే ఒకరోజు పడుతుందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కుంభకోణాల పార్టీ అని, నల్లమల్ల పులి ఏది 18 నెలలు ప్రభుత్వంలో ఉండి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులలో తట్టాడు మట్టిని తీయలేదని ఎద్దేవా చేశారు. బిజెపి పారదర్శకంగా పనిచేస్తుందని అన్నారు. 11 సంవత్సరాల పాలనలో ప్రధానమంత్రి మోడీ ఎన్నెన్నో సంక్షేమ కార్యక్రమాలను పేద ప్రజల కోసం తీసుకువచ్చారని పేర్కొన్నారు. యువతకు,రైతులకు నిరుద్యోగులు, కార్మికులు, మహిళలు.. ఇలా అన్ని వర్గాలకు తమ ప్రభుత్వ హయాంలో ప్రయోజనాలు చేకూరాలని స్పష్టం చేశారు. మరోవైపు ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశ అవతరించిందని అన్నారు. దేశంలో ఉచితరేషన్ బియ్యం మూడు నెలల సరిపడ బియ్యాన్ని ఒకేసారి ఇస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ అంటే పాటల పోటీలు కాంగ్రెస్ అంటే అవినీతి కాంగ్రెస్ పార్టీలో ఐదు సంవత్సరాలు పనిచేసే నాయకుడు ఉన్నాడా అని ప్రశ్నించాడు,పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు.

యుద్ధాల ద్వారా ప్రపంచ వినాశనాన్ని కోరుకునే కుటిల బుద్ధి భారత్ కు లేదని, ఇప్పటి దాకా మన దేశం తన సొంత అవసరాల కోసం ఏ దేశాన్ని కూడా టార్గెట్ చేయలేదని రఘునందన్ రావు అన్నారు. తెహల్గామ్ లో మారణకాండకు తెగిస్తే వారికి బుద్ధి చెప్పేందుకు పాకిస్తాన్ మీద దాడి చేసి వారి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశామని పేర్కొన్నారు. అంతేతప్ప పాకిస్తాన్ లో జీవించే సామాన్య ప్రజలను భారత్ లక్ష్యం చేసుకోలేదన్నారు. కానీ దీనిపై కాంగ్రెస్ విపరీతమైన దుష్ప్రచారాలకు తెగబడుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ చేసే అనవసరమైన దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. విలేకరులు అడిగిన ప్రశ్న కవిత బిజెపిలో విలీనం అవుతుందా లేక రేవంత్ రెడ్డి తో జతకడుతుందా అనే ప్రశ్నకు జవాబిస్తూ.. కవిత ఎవరి కూతురు వారే చెప్పాలి, ట్విట్టర్ కెటిఆర్ అన్నను, లేక హరీష్ రావు, వారి కుటుంబ సభ్యులు జవాబు చెప్పాలని సున్నితంగా జవాబు ఇచ్చారు . బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజ భూపాల్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు అంజన్ కుమార్ గౌడ్, డాక్టర్ ప్రేమ్ రాజ్, బొక్క నరసింహారెడ్డి, మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, బోసుపల్లి ప్రతాప్, నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, దేపల్లి అశోక్ గౌడ్, కక్కునూరు వెంకటేష్ గుప్తా, డాక్టర్ టంగుటూరు విజయ్ కుమార్, కమ్మరి భూపాల చారి, కందూరి మనోహర్ రెడ్డి, ప్యాట అశోక్, ఎన్కనోళ్ల వెంకటేష్,  కురుమయ్య, చెట్ల వెంకటేష్, బుర్ర మహాలింగం గౌడ్, రొల్లు రఘురాములు గౌడ్, నరసింహులు, కరేడ్ల నరేందర్ రెడ్డి, మధుసూదన్ గౌడ్, మోహన్ సింగ్, వివిధ మండలాల అధ్యక్షులు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం భవనం స్లాబ్ పనులు ప్రారంభం..





షాద్ నగర్ ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 14): తెలంగాణరాష్ట్రంలోఅన్నివర్గాల సంక్షేమం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని షాద్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భాస్కర్ గౌడ్ అన్నారు. కేశంపేట్ మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం భవనం స్లాబ్ పనులను కొబ్బరికాయ కొట్టి ఆయన ప్రారంభించారు.ఈ సందర్బంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ పేదలకు కాంగ్రెస్ తోనే న్యాయం జరిగిందని అన్నారు. నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కొత్త శ్రీశైలం, నాయకులు వెంకట్ రెడ్డి, దిద్దెల ముత్యాలు, దిద్దెల జంగయ్య,  కసాబ్ రాజేందర్,  సిల్వేరు మల్లయ్య, కోడిగంటి యాదయ్య, పట్నం జంగయ్య, బోడ మల్లేష్,అశోక్, సిల్వేర్ చంద్రయ్య, ఆంజనేయులు, ఆకుల రామకృష్ణ, దిద్దెల బాలస్వామి, గుండమోని జానయ్య, బైండ్ల శివ, బైండ్ల భూషణ్, సద్దిగంజి వంశీ, దిద్దెల సురేష్, రజనీకాంత్, మేస్త్రి కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

ఇబ్రహీంపట్నం, ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 14
బడి బాటలో బాగంగా  రామోజీ ఫౌండేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నాగన్ పల్లిలో అంగన్వాడీ చిన్నారులను ఆహ్వానించి శనివారం  సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి  గ్రామ పెద్ద లక్ష్మణరావును ఆహ్వానించారు.
లక్ష్మణ్ రావు  2024-25 10వ తరగతి పేద విద్యార్థి కి ఉన్నత చదువుకోసం ఆర్థిక సహాయం అందచేసారు. ఇందుకు గాను కృతజ్ఞతా భావంతో నాగన్‌పల్లి పాఠశాల ఉపాధ్యాయబృందం శాలువాతో చిరు సత్కారం చేయటం జరిగింది.






# పిసిసిప్రధాన కార్యదర్శి  పేరూరి ప్రసన్నకుమార్ శర్మకు అభినందనలు

**-మంచాలవ్యవసాయ సహకారసంఘం చైర్మన్  వెదిరే హన్మంత్ రెడ్డి.**

మంచాల, ప్రభాత సూర్య ప్రతినిధి  జూన్ 14
తెలంగాణ రాష్ట్రపిసిసి ప్రధానకార్యదర్శిగా నియామకం అయిన పేరూరి ప్రసన్న కుమార్ శర్మను మంచాలమండలం కేంద్రంలోని తననివాసంలోకాంగ్రెస్ పార్టీనాయకులతోకలిసి ప్రసన్న కుమార్ శర్మను శాలువాతోఘనంగా సన్మానించి అభినందనలు తెలిపిన మంచాల వ్యవసాయసహకారసంఘంచైర్మన్ వెదిరేహన్మంత్ రెడ్డి, డైరెక్టర్ జేనిగేవెంకటేష్ యాదవ్,మాజీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మాజీఎంపీటీసీ కావాలి శ్రీనివాస్ ముదిరాజ్, మంచాలమాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండలంఅధ్యక్షుడుముచ్చర్లవెంకటేష్  యాదవ్,చిత్తపూర్ మాజీ  సర్పంచ్ జిలమోనిసత్తయ్య ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజప్ప,మాధగోని.జంగయ్య గౌడ్, నేనవత్ శ్రీనివాస్ నాయక్, ఈ సందర్భంగామాట్లాడుతూ మొదటినుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని పార్టీలో కొనసాగుతున్న.కాంగ్రెస్ పార్టీలోసీనియర్ నాయకుడైన ప్రసన్నకుమార్ శర్మ కృషినిగుర్తించి పీసీసీ ప్రధానకార్యదర్శి గానియమించి నందుకుతెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షుడుమహేష్ కుమార్ గౌడ్ కు  రాష్ట్ర మంత్రి రంగారెడ్డిజిల్లా ఇంచార్జ్ శ్రీధర్ బాబుకు ఇబ్రహీంపట్నంఎమ్మెల్యే మల్ రెడ్డిరంగారెడ్డికి ప్రత్యేకధన్యవాదాలుతెలిపారు.



# దైవ దర్శనం కొరకు ప్రత్యేక టూర్ ప్యాకేజ్ లు.

ఝరాసంగం ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 144

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ భక్తుల కొరకు జహీరాబాద్ డిపో నుండి 02 ప్రత్యేక టూర్ ప్యాకేజ్ లను అందుబాటులోనికి తెచ్చింది అని జహీరాబాద్ ఆర్టీసీ విలేజ్ బస్సు ఆఫీసర్స్ ఎం శివప్రసాద్, ప్రసాద్ లు తెలిపారు జహీరాబాద్ డిపో మేనేజర్ ఆదేశాలు మేరకు శనివారం ఝరాసంగం మండలంలోని బోపంపల్లి.బోరేగావ్,.జీర్లపల్లి చిలమామిడి.ఎడాకులపల్లి. గ్రామాలలో ప్రత్యేక దర్శన%శీ% కొరకు ప్రత్యేక టూర్ బస్సుల కోసం గ్రామాల ప్రజలకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జహీరాబాద్ డిపో బస్ స్టేషన్ నుండి ఉదయం 06:00 గం.లకు బయలుదేరి యాదగిరిగుట్ట శ్రీ.లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయం కు 10:00 గం.లకు చేరుకొని, అక్కడి నుండి దర్శనానంతరం 15:00 గం.లకు బయలుదేరి స్వర్ణగిరి దేవాలయం కు చేరుకుంటుందన్నారు.... దర్శనానంతరం తదుపరి రాత్రి 19:00 గం.లకు తిరుగు ప్రయాణమై జహీరాబాద్ బస్ స్టేషన్ కు 23:00 గం.లకు డిపో కు రావడం జరుగుతుంది అన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులు అందుబాటులో తీసుకోరావడం జరిగింది అన్నారు. శ్రీ.దత్తాత్రేయ స్వామి దేవాలయం:- జహీరాబాద్ బస్



స్టేషన్ నుండి ప్రతీ పౌర్ణమి కి ముందు రోజు సాయంత్రం 16:00 గం.లకు ఈ నెల 27 .06.25 మంగళవారం న బయలుదేరి కర్ణాటక రాష్ట్రంలో గానుగాపూర్ లో గల శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయం కు రాత్రి 20:00 గం.లకు చేరుకొని, అక్కడి నుండి దర్శనానంతరం ఉదయం 07:00 గం.లకు బయలుదేరి జహీరాబాద్ కి 11:00 గం.లకు చేరుకోనును అని తెలిపారు.భక్తుల సౌకర్యార్థం ఎక్స్ప్రెస్, డీలక్స్ బస్సులు అందుబాటులో ఉన్నాయాన్నారు. ఎక్స్ ప్రెస్ బస్సులలో కనీసం 50 మంది మరియు డీలక్స్ బస్సులలో 40 మంది ప్రయాణికులు ఉంటే బస్సులు నేరుగా బుక్ చేసుకోవచ్చును అన్నారు.

# సామ్రాజ్యవాదంపై పోరాటమే చే గువేరా నిజమైన నివాళులు

సదాశివపేట ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 14

సదాశివ పేట పట్టణం లో డి వై ఎఫ్ ఐ ఆఫీసులో చేగువేరా జయంతిని నిర్వహించడం జరిగింది అనంతరం ఆయన చిత్రమాలకు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా డి వై ఎఫ్ ఐ సంగారెడ్డిజిల్లాకార్యదర్శి అనిల్ మాట్లాడుతూ నేడు ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది యువత ధరిస్తున్న టీషర్టులు, టోపీలపై మెరిసే చిత్రం చే గువేరాది. ఆయన జీవిత విశేషాలను, సిద్ధాంతాలను, ఆచరణను యువతరం తప్పక తెలుసుకోవాలి. ఆయన జీవితం, బోధనలు నేటి తరానికి కూడా నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటాయి. ఎర్నెస్టో చే గువేరా అంతర్జాతీయవాది. గొప్ప మానవతావాది. జీవితపు చివరి క్షణం వరకూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. 'చే' జీవితం అంటేనే సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం. క్యూబా విప్లవోద్యమ నేత ఆయన. 1928లో అర్జెంటీనా దేశంలో ఎర్నెస్టో గువేరా డీలాసెర్నా జన్మించారు. ఆ దేశస్తులు ముద్దుగా పిలిచే 'చే' పేరు ఆయనకు స్థిరపడింది.లాటిన్ అమెరికా దేశాల్లో అమెరికా పాలకులు ప్రజాస్వామ్యాన్ని మంటగలిపి నియంతలను ప్రోత్సహించడం, ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలైనా తన చెప్పుచేతల్లో ఉండలేదని వాటిని కూలదోయడం సర్వ సాధారణంగా మారింది. అమెరికా పాలకులు ప్రజల మూలుగలను పీల్చిపిప్పిచేసి, ఆ దేశాల్లోని వనరులను దోచుకుని, వారి సామాజిక జీవితాన్ని కొల్లగొట్టారు. రెండవ ప్రపంచ యుద్ధం అనంతరం ప్రపంచవ్యాప్తంగా స్వేచ్ఛాస్వాతంత్ర్యాల కోసం వలస దేశాల్లో తిరుగుబాట్లు, విప్లవాలు ఎగిసిపడి సామ్రాజ్యవాదులను ఆత్మరక్షణలోకి నెట్టివేస్తున్న కాలం అది.చే గువేరా 1953లో వైద్య విద్యను పూర్తిచేశారు. ఆస్తమా పేషెంట్ అయిన 'చే' మొదటి నుంచీ డాక్టర్ కావాలనీ, ఆ రంగంలో గొప్ప పరిశోధకునిగా కృషిచేసి మానవాళికి మహోపకారం చేసే ఆవిష్కరణలను కనుగొనాలని కలలుగన్నారు. లాటిన్ అమెరికా దేశాలన్నీ పర్యటించారు. అమెరికా గూఢచారి సంస్థ (సిఐఎ) గ్వాటెమాలా ప్రభుత్వాన్ని కుట్రతో కూలదోయడాన్ని ఆ దేశంలో ప్రత్యక్షంగా చూశారు. అక్కడి నుంచి మెక్సికో సిటీ వెళ్ళారు. జైలు నుంచి విడుదలై అక్కడకు చేరుకున్న ఫైడల్ కాస్ట్రోను కలుసుకున్నారు. మార్క్సిజం అధ్యయనం చేయడం ప్రారంభించారు. అర్థశాస్త్ర విద్యార్థిని హిల్డాగాడియాను వివాహమాడారు.'ప్రపంచంలో ఎక్కడ, ఎవ్వరికి అన్యాయం జరిగినా తీవ్రంగా ప్రతిస్పందించగలగాలి. ఒక విప్లవకారుడికి ఉండాల్సిన కనీస లక్షణం ఇది' అని చే ప్రకటించారు.బాటిస్టా నియంత పరిపాలనకు వ్యతిరేకంగా క్యూబా విప్లవోద్యమానికి నాయకత్వం వహించిన ఫైడల్ కాస్ట్రోకు చే గువేరా, రావుల్ కాస్ట్రో ప్రధాన సహచరులు. 1959 జనవరి 1న క్యూబా విప్లవం విజయవంతమైంది. ఫైడల్ కాస్ట్రో నాయకత్వాన ఏర్పడిన విప్లవ ప్రభుత్వంలో 'చే' పలు కీలక బాధ్యతలు నిర్వహించారు. క్యూబా ప్రభుత్వం తరఫున ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించారు. సోవియట్, చైనా, భారత్, ఆఫ్రికా దేశాలలో పర్యటించారు. జాతీయ బ్యాంకు అధ్యక్షుడిగా, కేంద్ర ప్రణాళికా సంఘం డైరెక్టరుగా, పరిశ్రమల శాఖా మంత్రిగా, రక్షణ కేంద్రాల అధిపతిగా, రాజకీయ, ఆర్థిక, మైత్రీ బృందాల సభ్యునిగా ఆయనకు అప్పగించిన బాధ్యతలను అత్యంత సమర్థవంతంగా నిర్వహించారని కాస్ట్రో ఎంతగానో ప్రశంసించారు.'సామ్రాజ్యవాదంపై ఏ దేశం విజయం సాధించినా అది మన విజయమే. అన్నారు ఈ కార్యక్రమంలో సీ ఐ టి యు జిల్లా ఉపాధ్యకులు ప్రవీణ్ కుమార్ శ్రీకాంత్ గాని ముజీబ్ మాస్టర్ చినా తదితరుల పాల్గొన్నారు

# జేష్ట మాసం సంకష్టహర చతుర్థి పూజలు

షాద్ నగర్, ప్రభాత సూర్య ప్రతినిధి (జూన్ 14): జేష్ట మాసం సంకష్ట హర చతుర్థి పూజలు షాద్ నగర్ పట్టణంలోని వినాయక గంజ్ గణపతి దేవాలయంలో ఘనంగా పూజలు నిర్వహించారు. తదనంతరం శివయ్యకు ప్రత్యేక పూజ అర్చన నిర్వహించారు. బండారి రమేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, సాయి మిత్ర యూత్ అసోసియేషన్ అధ్యక్షులు మలగారి సత్యనారాయణ, 25వ వార్డు మాజీ కౌన్సిలర్ మాధురి,నందకిషోర్, 4వ వార్డ్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, వన్నాడ వెంకటేష్ గౌడ్, ఎద్మ రఘుమారెడ్డి, నవీన్ కుమార్, కత్తి శేకరప్ప, ఎం వెంకట్ రెడ్డి ఆర్ఐ, అభిలాష్, శ్రీనివాస్ గౌడ్, గోపాల్, అమరలింగేశ్వర ప్రవీణ్, శ్రీధర్, బిక్కుమల్ల శ్రీనివాస్ దంపతులు, ఆగిరు కృష్ణయ్య దంపతులు, సాయి ఈశ్వర్ రెడ్డి దంపతులు, శేఖర్ రెడ్డి దంపతులు, సుదీప్ జాదవ్ దంపతులు, పోకల శేఖర్ పరమేశ్వరి దంపతులు, మల్చలం బిక్షపతి దంపతులు, ఆలయ ట్రస్ట్ సభ్యులు శంకర్ లాల్ లాహొటి, గోవింద్, మహావీర్, రాజేష్ మాలాని, పోలే రాజేశ్వర్, అంతటి శ్రీనివాస్ గౌడ్, నక్కల చిన్న, ఆలయ పూజారి పండిట్ రాజన్ శాస్త్రి,విష్ణు శాస్త్రి, మహిళలు పాల్గొన్నారు

# ఖాసింపూర్‌లో ఎమ్మార్పీఎస్ సమావేశం

జహీరాబాద్

అబ్రహం మాదిగ ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సమన్వయంతో సమావేశం నిర్వహించడం జరిగింది.ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ నియోజవర్గ ఇంచార్జి గ్రామంలోసమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోపాల్గొన్న సంగారెడ్డి జిల్లా ఇంచార్జి రామరాపు శ్రీనివాస్ పెద్ద గీత మాదిగ రాష్ట్ర నాయకురాలు మాట్లాడుతూ జులై 07 తేదీ నాటికి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండాలు ఎగరవేయాలని,సంక్రిప్త భోజనాలు చేయాలని ఎమ్మార్పీ సాధించిన విజయాలను తెలియజేయాలని తెలపారు.అదేవిధంగా ఖాసింపూర్ గ్రామంలో ఉన్నటువంటి జెండాను పరిశీలించడం జరిగింది ఈకార్యక్రమంలో, సునిల్ మాదిగ, సురేష్, అశోక్, చిన్న, శ్రీనివాస్, భరత్,అఖిల్,సుజాత,చైతన్య, సుక్కమ్మ, శకుంతల, నాగమ్మ, రాధమ్మ, పిరమ్మ,నిర్మల్ మాదిగమొగుడం పల్లి మండలం ఇంచార్జి ప్రతాప్, మెసేక్ టింకు మాదిగ ప్రతాప్, మెసేక్ సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని గౌరి ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో శనివారం ఏర్పాటు చేసిన జహీరాబాద్ నియోజకవర్గ కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొని కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 925 మంది లబ్ధిదారులకు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు .సురేష్‌కుమార్ షెట్కార్ ఎమ్మెల్యే మాణిక్ రావు,తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు సిద్దం.ఉజ్వల్‌రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ మహ్మద్.అబ్దుల్ ముబీన్,జహీరాబాద్ నియోజకవర్గ ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్,శ్రీనివాస్ రెడ్డి,రాంలింగా రెడ్డి,కండెం.నర్సింహులు,నర్సింహారెడ్డి,మహ్మద్.మక్సూద్,యూత్ కాంగ్రెస్ జిల్లా,అసెంబ్లీ అధ్యక్షులు నరేష్ గౌడ్,నాగిరెడ్డి,మాజీ వైస్ యంపి.పి రాములు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమయ్య,అశోక్ ,శుక్లవర్ధన్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,అక్తర్ గోరి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి,హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,హర్షద్ పటేల్,ఇమామ్ పటేల్ చింతల్ గట్టు శివరాజ్, మాజీ యం.పి.పిలు,మాజీ జెడ్పీటీసీ లు,మాజీ సర్పంచ్ లు,మాజీ కౌన్సిలర్లు,వివిధ శాఖల అధికారులు,లబ్ధిదారులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి




ప్రభాత సూర్య ప్రతినిధి సంగారెడ్డి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి మనువాదులు కుట్రలు కుతంత్రాలు చేస్తుందని రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు అందరూ ఐక్యం కావాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ పిలుపునిచ్చారు..శనివారం కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా సామాజిక ఉద్యమ శిక్షణ తరగతులు సంగారెడ్డి లోని సుందరయ్య భవన్ లో ప్రారంభమైనాయి.. ఈ క్లాసులకు ముఖ్య అతిథిగా హాజరైన అతిమేల మానిక్

ఆత్మగౌరవం సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలు గల కెవిపిఎస్ జెండా ఆవిష్కరణ చేశారు..ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూలి దేశంలో బీజేపీ అధికారలోకి వచ్చిన తరువాత దేశంలో దళితులకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై దాడులు, వేధింపులు పెరిగిపోతున్నాయని తెలిపారు. రాజ్యాంగన్ని రద్దు చేసి మనుధర్మ శాస్త్రన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేసి రిజర్వేషన్స్ రద్దు చేయాలని చూస్తుందని అన్నారు. నరేంద్రమోడీ ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తుందని అన్నారు. ప్రయివేట్ రంగం లో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు... విద్య, వైద్యం పేదలకు ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ పథకానికి నిధుల కోత పెట్టి పథకాన్ని రద్దు చేయడానికి చేస్తున్న కుట్రలను అడ్డుకుంటామని అన్నారు..

కాంగ్రెస్ పార్టీ అధికారలోకి వచ్చి 18 నెలలు అవుతున్న చేవెళ్ల డిక్లరేషన్ ఎందుకు అమలు చేయడం లేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో దళితులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లలో రాజకీయ జోక్యం లేకుండా చూడాలని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. దళితుల పట్ల వివక్ష పూరితంగా మాట్లాడిన గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి నుంచి వెంటనే సస్పెండ్ చేసి తెలంగాణ రాష్ట్రంలో గురుకులాలను కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాల్ని ఉదృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాని హెచ్చరించారు.జిల్లాలో దళితులపై వివక్ష అవమానాలు దాడులు జరుగుతున్న పోలీసులు, అధికార యంత్రాంగం బాధితుల పక్షాన ఉండకుండా, నిందితుల పక్షాన ఉంటున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను నిరుగార్చేందుకు పోలీసులు ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ సిపార్సులను అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. జిల్లాలో పౌర హక్కుల దినం ఎందుకు జరపడం లేదని అన్నారు.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో పోరాటాలతో హెచ్చరించారు..ఈ శిక్షణ తరగతులకు కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ ప్రిన్సిపల్ గా వ్యవహరించారు.. కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శివకుమార్ న్యాయవాది సుభాష్ కొటారి నర్సింలు జిల్లా సహాయ కార్యదర్శులు గణపతి రాజు దాసు జిల్లా కమిటీ సభ్యులు జయకుమార్ జయరాం గంగారం సుధాకర్, నాయకులు దత్తు శ్రీనివాస్ శ్రీకాంత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# టేక్కే మార్కెట్ యార్డులో 5 వేల మందితో యోగ నిర్వహణ

### -సోమవారం ఉదయం 10:30 గంటలకు పిజిఆర్ఎస్

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 14

యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా ఈనెల 16వ తేదీ నంద్యాల పట్టణంలోని టేక్కే మార్కెట్ యార్డులో 5 వేల మందితో మెగా యోగ కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 16వ తేదీ సోమవారం నాడు పెద్ద ఎత్తున జరిగే యోగా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరూ భాగస్వామ్యం కావాలని కలెక్టర్ సూచించారు. గ్రామ సచివాలయ సిబ్బంది మొదలు కొని జిల్లా స్థాయి అధికారుల వరకు అందరూ భాగస్వాములై యోగా అభ్యాసాలు అవలంబించాలన్నారు. యోగ నిర్వహణ నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఉదయం 10:30 గం.లకు ప్రారంభిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ మార్పును గమనించి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

### ఉమ్మడి కర్నూలు జిల్లా మార్కెటింగ్ సర్వీసెస్ సొసైటీ డిసిఎంయస్ ఛైర్మన్ ప్రమాణ స్వీకార మహొత్సవానికి రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారికి ఆహ్వానం.

ప్రభాత సూర్య ప్రతినిధి జూన్ 14 నంద్యాల తెలుగుదేశం పార్టీ నంద్యాల అసెంబ్లీ కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ నాయకులు నాగేశ్వర రావు యాదవ్ గారు మర్యాదపూర్వకంగా కలిసి రేపు ఉదయం 10 గం.లకు నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ నందు జరగబోయే వారి ప్రమాణస్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరవ్వలని మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ గారిని , టిడిపి నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారిని ఈ సందర్భంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీలు, ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొనబోతున్నారు.

# ఘనంగా శ్రీవాసాపురం వెంకటేశ్వర స్వామి కి పూజలు.

రుద్రవరం. మండలంలోని కొండ మాయపల్లి పంచాయతీ లోని వెలగలపల్లి పొలిమేరలో వెలిసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామికి ఘనంగా పూజలు నిర్వహించారు. శనివారం ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపి శర్మ ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామికి ధూప దీప నైవేద్యాలతో ఘనంగా కుంకుమార్చన పూజలు నిర్వహించారు. కుంకుమార్చన కార్యక్రమంలో వందలాది భక్తులు పాల్గొన్నారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కర్నూలు, కడప, నంద్యాల, ప్రకాశం, జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. పూజా కార్యక్రమాలకు వచ్చిన భక్తులందరికీ ఉదయం అల్పాహారము, మధ్యాహ్నం భోజన వసతి ని సిరివెళ్ల మండలం వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన మందాల కళావతమ్మ కుమారుడు సర్పంచ్ మందాల శివారెడ్డి, భార్య రాధిక, కుమారుడు ముకుందా రెడ్డి, కుమార్తె భవ్య, లు దాతలుగా వ్యవహరించి వచ్చిన భక్తులకు అల్పాహారము, భోజనమును వడ్డించారు. పూజా కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు